

## గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలోని 09 మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని
- పక్కగా అమలు చేయాలి
- నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

5 లో

**డిడి9 వార్త ఎఫెక్ట్**

## భక్తుల దాహం తీర్చిన నూతన కార్యదర్శి రోహిణి చొరవ

- బోరింగ్ మరమ్మతులు పూర్తి
- 9 నెలల నిరీక్షణకు తెర, గ్రామస్తుల హర్షం



12 లో

DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, నవంబర్ 27, 2025




# షెడ్యూల్ తెగల్లో పంచాయితీ తెగేనా

### మళ్లీ తెరపైకి ఆదివాసీ vs లంబాడిల వివాదం



పూనెం కృష్ణం దొర



మానే రామకృష్ణ



భూక్యా రంజిత్ నాయక్

- భద్రాద్రిలో పంచాయతీ ఎన్నికల వేడి,రంగంలోకి హేమహేమీలు
- భద్రాచలం సర్పంచ్ ఎన్నికల్లో కీలకంగా మారనున్న ఆదివాసీ ఓటర్లు
- కాంగ్రెస్ సీపీఐ సీపీఎం కొత్త పొత్తుతో ఎన్నికల్లో కొత్త రంగులు
- బరిలో బీఆర్ఎస్ నుండి మానె రామకృష్ణ తో పోటీ మరింత హీటెక్కే ఆవకాశం
- కాంగ్రెస్ నుండి పూనెం కృష్ణం దొర పేరు గట్టిగా వినిపిస్తోంది
- పొదెం మధు చంద్రకు బలమైన లాబీయింగ్ నిర్ణయం ఎప్పుడొస్తుందో అని వెయిటింగ్
- లంబాడీ వర్గం నుంచి రేసులో జానవత్ హరిచంద్ర, రంజిత్ నాయక్, మరియు శ్వేతా
- ఆదివాసి బలగాలు గుండు శరత్, ముర్లా రమేశ్ లు కూడా సిద్ధం
- భద్రాచలం సర్పంచ్ ఎస్టీ జనరల్ కు కేటాయించడం తో పెరిగిన పోటీ
- బల నిరూపణలో ఆదివాసీలు అందరూ ఏకం అవ్వాలని పిలుపు
- ఎంఎల్ఏ కి తగిలిన ఆదివాసీ సెగ,తమ అభ్యర్ధినే ప్రకటించాలని ఒత్తిడి
- భద్రాద్రి సర్పంచ్ పోరులో రసవత్తర రాజకీయం
- భద్రాద్రి సర్పంచ్ ఎన్నికల్లో ఆదివాసీ లంబాడీల మద్యే ప్రధాన పోటీ

2 లో

గత కొన్నాళ్లుగా ఆదివాసి vs లంబాడీ ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. ఈ నేపధ్యంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని పెద్ద ఎత్తున భద్రాచలం లో ఉద్యమమే జరిగింది. అన్ని శాఖల నుండి ఆదివాసి అధికారులు ప్రజలు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు. ఈ క్రమంలో భద్రాచలం మేజర్ పంచాయితీ,ఇక్కడ సర్పంచ్ అంటే ఒక ఎంఎల్ఏ తో సమానం దీంతో భద్రాచలం సర్పంచ్ కి పోటీ చేసేందుకు ఆశావహులు అధికంగానే ఉన్నారు.ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ తెరపైకి ఆదివాసీలు ఐక్యత నినాదాన్ని అస్త్రంగా వాడదల్చుకో కున్నారు, తమ బలం ఏంటి ఈ ఎన్నికల ద్వారా తెలియజేయాలని గట్టి పట్టుతో ఉన్నారు,దీంతో మళ్లీ తెరపైకి ఆదివాసీ vs లంబాడీ వివాదం వచ్చింది ప్రస్తుత ఎంఎల్ఏ కి ఆదివాసీ సెగ తగిలినట్లుగా కనిపిస్తోంది తమ అభ్యర్థిని ప్రకటించాలని ఒత్తిడి తెస్తున్నట్లు ప్రచారం మరో వైపు బిఆర్ఎస్ జిల్లా ప్రధాన అధ్యక్షుడే సర్పంచ్ పదవికి పోటీ చెయ్యబోతున్నట్లు తెలుస్తుంది అందరికీ దిశా నిర్దేశాలు చేస్తూ ఉన్న నాయకుడు స్వయంగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ కి రావడంతో మరింత ఉత్కంఠతగా మారనుంది అంతేకాదు మాజీ ఎమ్మెల్యే కొడుకు కూడ ఈ ఎన్నికల్లో పోటీ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది దీంతో ఆయనే స్వయంగా రంగంలోకి దిగి సపోర్ట్ చెయ్యాలని కోరినట్లు తెలుస్తోంది అంతేకాదు పార్టీ తో సంబంధం లేని వ్యక్తులను కూడా కలిసి మద్దతు కోరుతున్నట్లు సమాచారం

భద్రాచలం నవంబర్ 26 (డిడి9 వార్త ):

## అరణ్య రక్షణ పేరుతో ఆస్తుల ధ్వంసం

- అటవీ శాఖలో అవినీతి కంకణం.!
- వాచ్ టవర్ల నిర్మాణం ప్రజాధన దుర్వినియోగం
- రహదారి లేని అభివృద్ధి బాధ్యత లేని నియంత్రణ!
- పచ్చని చెట్లపై గొడ్డళ్లు కాంట్రాక్టర్లకే అడ్డుగా అడవులు!
- ప్రజల ఆగ్రహం విచారణకు పీడనం!
- అడవిలో రహదారి నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా..?

13 లో







అడవులను కాపాడాల్సిన అటవీ శాఖ నేడు వివాదాల వలయంలో చిక్కుకుంది. శాఖలోని కొందరు అధికారులు లక్షల రూపాయల విలువైన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టెండర్ల కేటాయింపుల్లో పారదర్శకత లోపించడం, చేపట్టిన పనుల్లో నాణ్యత లేకపోవడం వల్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన పనులు తక్కువ కాలంలోనే శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత బలపరుస్తోంది. మరోవైపు, ఇసుక కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం పచ్చని అడవులను నరికివేసి రహదారులు నిర్మించడం ప్రకృతి విధ్వంసానికి కారణమవుతుందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. మణుగూరు రథం గుట్ట ప్రాంతంలో ప్రకృతి ప్రేమికుల కోసం వాచ్ టవర్లను నిర్మించారు. కానీ అక్కడికి చేరుకునేందుకు సరైన రహదారి సైతం లేకపోవడంతో ఇప్పటివరకు ఒక్క పర్యటకుడూ ఆ ప్రాంతాన్ని సందర్శించలేకపోయాడు. ఈ అంశంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగాలు సమగ్ర దర్యాప్తు జరిపి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని పర్యావరణ వాదులు, ప్రకృతి ప్రేమికులు స్పష్టంగా డిమాండ్ చేస్తున్నారు.

మణుగూరు, డీడీ 9 వార్త

## రాత్రికి రాత్రే రాజయోగం

- తల్లి సర్పంచ్, కొడుకు వార్డ్ నెంబర్
- రిజర్వేషన్ల రూపంలో పేదోడికి జాక్‌పాట్!
- అక్కడ ఎలక్షన్ లేదు.. సెలక్షనే!
- ఒక్క ఓటు అడగకుండానే గ్రామ సింహాసనం.
- ఇది కదా అసలైన అదృష్టం!
- మహర్దశ అంటే ఇదే.. పైసా ఖర్చు లేకుండానే పల్లె పోరులో పేదలకు పట్టాభిషేకం
- ఖమ్మంలో వింత.. నామినేషన్ వేస్తే చాలు ఆ సీటు వారిదే!

11 లో




# షెడ్యూల్ తెగల్లో పంచాయితీ తెగేనా





## మళ్లీ తెరపైకి ఆదివాసీ vs లంబాడిల వివాదం

- భద్రాద్రిలో పంచాయతీ ఎన్నికల వేడి,రంగంలోకి హేమహేమీలు
- భద్రాచలం సర్పంచ్ ఎన్నికల్లో కీలకంగా మారనున్న ఆదివాసీ ఓటర్లు
- కాంగ్రెస్ సీపీఐ సీపీఎం కొత్త పొత్తుతో ఎన్నికల్లో కొత్త రంగులు
- బరిలో బీఆర్ఎస్ నుండి మానె రామకృష్ణ తో పోటీ మరింత హీటెక్కే అవకాశం
- కాంగ్రెస్ నుండి పూనెం కృష్ణం దొర పేరు గట్టిగా వినిపిస్తోంది
- పొదేం మధు చంద్రకు బలమైన లాబీయింగ్ నిర్ణయం ఎప్పుడొస్తుందో అని వెయిటింగ్
- లంబాడీ వర్గం నుంచి రేసులో జానవత్ హరిచంద్ర, రంజిత్ నాయక్, మరియు శ్వేతా
- ఆదివాసి బలగాలు గుండు శరత్, ముర్లా రమేశ్ లు కూడా సిద్ధం
- భద్రాచలం సర్పంచ్ ఎస్టీ జనరల్ కు కేటాయించడం తో పెరిగిన పోటీ
- బల నిరూపణలో ఆదివాసీలు అందరూ ఏకం అవ్వాలని పిలుపు
- ఎంఎల్ఏ కి తగిలిన ఆదివాసీ సెగ,తమ అభ్యర్థినే ప్రకటించాలని ఒత్తిడి
- భద్రాద్రి సర్పంచ్ పోరులో రసవత్తర రాజకీయం
- భద్రాద్రి సర్పంచ్ ఎన్నికల్లో ఆదివాసీ లంబాడీల మద్యే ప్రధాన పోటీ

**గత కొన్నాళ్లుగా ఆదివాసి vs లంబాడీ ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. ఈ నేపథ్యంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని పెద్ద ఎత్తున భద్రాచలం లో ఉద్యమమే జరిగింది. అన్ని శాఖల నుండి ఆదివాసి అధికారులు ప్రజలు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు. ఈ క్రమంలో భద్రాచలం మేజర్ పంచాయితీ,ఇక్కడ సర్పంచ్ అంటే ఒక ఎంఎల్ఏ తో సమానం దీంతో భద్రాచలం సర్పంచ్ కి పోటీ చేసేందుకు ఆశావహులు అధికంగానే ఉన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ తెరపైకి ఆదివాసీలు ఐక్యత నినాదాన్ని అస్త్రంగా వాడదల్చుకోకున్నారు, తమ బలం ఏంటి ఈ ఎన్నికల ద్వారా తెలియజేయాలని గట్టి పట్టుతో ఉన్నారు,దీంతో మళ్లీ తెరపైకి ఆదివాసీ vs లంబాడీ వివాదం వచ్చింది ప్రస్తుత ఎంఎల్ఏ కి ఆదివాసీ సెగ తగిలినట్లుగా కనిపిస్తోంది తమ అభ్యర్థిని ప్రకటించాలని ఒత్తిడి తెస్తున్నట్లు ప్రచారం మరో వైపు బిఆర్ఎస్ జిల్లా ప్రధాన అధ్యక్షుడే సర్పంచ్ పదవికి పోటీ చెయ్యబోతున్నట్లు తెలుస్తుంది అందరికీ దిశా నిర్దేశాలు చేస్తూ ఉన్న నాయకుడు స్వయంగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ కి రావడంతో మరింత ఉత్కంఠతగా మారనుంది అంతేకాదు మాజీ ఎమ్మెల్యే కొడుకు కూడ ఈ ఎన్నికల్లో పోటీ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది దీంతో ఆయనే స్వయంగా రంగంలోకి దిగి సపోర్ట్ చెయ్యాలని కోరినట్లు తెలుస్తోంది అంతేకాదు పార్టీ తో సంబంధం లేని వ్యక్తులను కూడా కలిసి మద్దతు కోరుతున్నట్లు సమాచారం**

**భద్రాచలం నవంబర్ 26 (డిడి9 వార్త ) :** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి భద్రాచలం పట్టణంలోని ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు , ఆశా వాహులు పోటా పోటీగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం కు పాలక మండలి ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు డిమాండ్ మరింత పెరిగింది. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీకి చివరిసారిగా 2013లో ఎన్నికలు జరగగా అప్పటి పాలకవర్గ పదవీకాలం 2018లో ముగిసింది. అప్పుడు భూక్య శ్వేత సర్పంచ్ గా పనిచేశారు. ఇప్పుడు జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ను ప్రధానంగా ఆదివాసీ, లంబాడీ వర్గాల మధ్య రసవత్తరమైన పోటీ నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మానే రామకృష్ణను ప్రకటించడం జరిగినది. అలాగే ఆదివాసి జాతికి చెందిన నాయకుడు పూనెం కృష్ణం దొర ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ఆదివాసి సంఘాలతో కలిసి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ను సంప్రదించి కాంగ్రెస్ పార్టీ నుండి భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మా ఆదివాసి జాతికి చెందిన నాయకుడు పూనెం కృష్ణం దొర ను ప్రకటించాలని తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం అలాగే మరొక వైపు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య కుమారుడు పొదేం మధు చంద్రను సర్పంచ్ బరిలో నిలబెట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది . మరువైపు లంబాడి వర్గం నుండి జానవత్ హరిచంద్ర నాయక్, భూక్యా రంజిత్ నాయక్, భూక్యా శ్వేత లు సీటు ఆశిస్తున్నట్లు వినికిడి . వీరిలో జానవత్ హరిచంద్ర నాయక్ కూడా కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ బరిలో నిలబడటం కోసం గత కొన్ని రోజులుగా పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తో సన్నిహితంగా ఉంటూ పావులు కదుపుతున్నట్లు చర్చ జరుగుతుంది. జానవత్ హరిచంద్ర నాయక్ లైన్స్ క్లబ్ లో ఉంటూ సేవలందించడం తో పాటు , పట్టణంలోని ప్రముఖులందరితో ఉన్న పరిచయాలు తనకు ఎన్నికల్లో లాభం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక భూక్య రంజిత్ నాయక్ చేతన మీసేవ కేంద్రం నడుపుతూ క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత పరిచయాలతో పాటు పట్టణంలో అనేకమంది నిరుపేద ప్రజలకు, దివ్యాంగులకు, అభాగ్యులకు అండగా ఉంటే తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవ చేస్తూ ఉన్నారు. దీంతో పాటు కాంగ్రెస్ విధేయుడిగా ఉన్న భూక్యా రంజిత్ నాయక్ తండ్రి ఇల్లందుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూకే దళ సింగ్ కు కాంగ్రెస్ లోని సీనియర్ మంత్రులు జిల్లా మంత్రులు , శాసనసభ్యుల తో సన్నిహిత పరిచయాలు ఉండటంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో భద్రాచలం సర్పంచ్ సీట్ కోసం సంప్రదింపులు జరుపుతున్నారు. భూక్యా శ్వేత గతంలో సర్పంచ్ గా భద్రాచలంను అభివృద్ధి పథంలో నడిపించానని మరల నాకు సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే మరోవైపు ఆదివాసి నాయకులు గుండు శరత్, కొండారెడ్ల సంఘం వ్యవస్థాపకులు ముర్లా రమేశ్ సైతం సర్పంచ్ బరిలో నిలబడటం కోసం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే తెలుగు దేశం పార్టీ నుంచి కూడా ఈ సారి వార్డుల్లో అభ్యర్థులను పెట్టాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నుండి జానవత్ హరిచంద్ర నాయక్ కు టికెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థి గా అయిన ఎన్నికల బరిలో నిలబడతారని తెలుస్తుంది.మరో వైపు లంబాడీ వర్గం నుండి కూడ పోటీకి సిద్ధమయ్యారు.



# సింగరేణి ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్లకు హాస్పటల్ పుస్తకాలు పంపిణీ

- **కాంట్రాక్టు సిబ్బందికి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి.**
- **ఏఐటియుసి నాయకులు డిమాండ్.**



**డిడి9వార్త/రామగుండం నవంబర్ 26:**

సింగరేణి కార్పొరేట్ పరిధిలో పని చేస్తున్న ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్లకు ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో బుధవారం నాడు హాస్పిటల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు, కే డబ్ల్యూ కృష్ణ ఫర్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జై మధు కుమార్, ఈ ప్రవీణ్ కుమార్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు డ్రైవర్స్ అందరూ హాస్పటల్ బుక్స్ ను ఉపయోగించుకొని సింగరేణిలో వైద్య సేవలను పొందాలని తెలిపారు.సింగరేణి హాస్పిటల్స్ లో డ్రైవర్స్ మరియు ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు, ప్రమాదాలు జరిగినప్పుడు, తీవ్ర అనారోగ్యాల పాలు అయినప్పుడు సింగరేణి హాస్పిటల్ లో పూర్తిస్థాయిలో వైద్యం చేయకుండా ఇక్కడ సరైన వైద్య సౌకర్యాలు లేవు అంటూ ప్రైవేటు హాస్పిటల్స్ కు రిఫర్ చేయడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు లక్షలాది రూపాయలను వెచ్చించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కోట్ల రూపాయలు ఖర్చులు పెడుతూ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కష్టతరమైన పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పూర్తిస్థాయిలో ఆధునిక పరిజ్ఞానంతో వైద్య సదుపాయం కల్పించకపోవడం సరి కాదని విమర్శించారు. చిన్నచిన్న ప్రమాదాలకు కూడా ప్రైవేట్ హాస్పిటల్స్ కు రిఫర్ చేయడం,దానివల్ల కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలు అప్పులు పాలు కావడం,ఈ పరిస్థితిని నివారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు. ఏ లక్ష్మీనారాయణ,రాజు, రహిమాన్,సతీష్,అరుణ్, పూర్ణ భవాని ప్రసాద్,వినయ్, సందీప్,శ్రీను,ఉదయ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లను నిరసిస్తూ, నల్ల బ్యాడ్జీలతో ఏరియా ఆసుపత్రి సిబ్బంది

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 26:**

నాలుగు లేబర్ కోడ్ల వలన దేశ కార్మిక రంగానికి తీరని నష్టం చేకూరుతుందని ఈ కోడ్ల వలన కార్మికుని నడ్డి విరచబడుతుందని, శ్రమ దోపిడి జరిగి బానిసత్వం లోకి నెట్టి వేయబడతారని నిరసన వ్యక్తం చేస్తూ టీబీజీకేఎస్ ఏరియా ఆసుపత్రి ఫిట్ సెక్రెటరీ అఫ్సర్ పాషా ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని నినదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఓట్లకు గాలమేసే కుట్రలో భాగమే కాంగ్రెస్ చీరల పంపిణీ

- **ఇచ్చిన హామీలు విస్మరించి చీరలతో సరిపెడతారా.?***
- **దసరా, రంజాన్, ఎందుకు ఇవ్వలేదు..?**
- **కాంగ్రెస్ కుట్రలను మహిళా మణులు నమ్మవద్దు..**
- **సూడి శ్రీనివాస్ రెడ్డి గోవిందరావుపేట మాజీ ఎంపీపీ**



**గోవిందరావుపేట, నవంబర్ 26 డిడి 9 వార్త**

స్థానిక ఎన్నికల్లో మహిళల ఓట్లకు గాలమేసే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ఏ ఒక్క పండుగకు చీరలు పంపిణీ చేసిన పాపాన పోలేదన్నారు. ఓవైపు స్థానిక ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ల ఖరారు నోటిఫికేషన్ అంటూ హడావిడి చేస్తూనే మరోవైపు ప్రస్తుతం ఎలాంటి పండగలు లేకుండా పల్లెల్లో చీరల పంపిణీ చేయడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చీరల పంపిణీతో మహిళలను మోసం చేస్తున్నాదని గత పదేళ్లుగా కేసీఆర్ బతుకమ్మ చీరలు ఇచ్చారని, కానీ రెండేళ్లుగా ఇవ్వకుండా ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో ఇందిరమ్మ చీరల పేరుతో చీరల పంపిణీ చేస్తూ మహిళలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రతి నెల మహిళలకు ఇస్తామని చెప్పిన రూ.2,500 ఎప్పుడు వారి ఖాతాల్లో జమ చేస్తారన్నారు. వివాహం చేసుకున్న యువతులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని తులం బంగారం ఎప్పుడు ఇస్తారన్న విషయాన్ని ప్రజలకు చెప్పి చీరలు పంపిణీ చేయాలని సూచించారు. చీరలను అందుకుంటున్న మహిళలు తులం బంగారంతోపాటు రూ2500 గురించి కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చీరలను పంపిణీ చేస్తున్నారని, ఎన్నికలే లేకుంటే ఆడబిడ్డలకు ఒక్క జాకెట్ ముక్కను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది కాదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు పడుతున్న పాట్లను చూసి యావత్ తెలంగాణ ప్రజానీకం నవ్వుకుంటుందన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల వాస్తవ్యులు మాజీ ఎంపీటీసీ పోశాల వీరమల్లు అనిత ల పుత్రిక పూజిత రాజ్ కుమార్ ల వివాహ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య, వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ గాజుల శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గడ్డం భద్రయ్య, వెంకటాపూర్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ ల తో పాటు వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల్ వారియర్స్ దేవేందర్ పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జి ఏం, ఆఫీస్ ముందు ధర్నా

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 26:**

ఈ దేశ కార్మికులను కట్టు బానిసలుగా మార్చుకునే విధంగా ఈ దేశంలో ఉన్నటువంటి బడా కార్పొరేట్ వ్యవస్థలకు పూర్తి అనుమతులు ఇచ్చే విధంగా ఉన్న 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ జీ వన్. జీ ఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎస్ ఓ టు. జీ ఎం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ ఏం ఎస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టీ యూ,రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ఎస్ జి ఎల్ బి కే ఎస్ (ఏ ఐ ఎఫ్ టీ యూ) రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు టీ ఎన్ టీ యూ సి, రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి,ఐ ఎఫ్ టీ యూ,రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాధ్,లు మాట్లాడుతూ భారతదేశ కార్మికవర్గనికి మేలు చేయలేని 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా



ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవహార శైలి ఉందని ఎద్దేవా చేశారు.బడా కార్పొరేట్ కంపెనీలకు మెల్ చేసే ఈ లేబర్ కోడ్ లు ఉన్నాయని, మతోన్మాద బిజెపి ప్రభుత్వం, దేశ కార్మిక వర్గంపై కనీసం సవితి తల్లి ప్రేమను కూడా చూపటం లేదని,అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్నటువంటి హక్కులను కాలరాస్తున్నారని,ఒకవైపు 8 గంటల పనిదినం కావాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే మరో వైపు 12 గంటల వరకు కార్మికులతో పని చేపించుకునే విధంగా యాజమాన్యానికి పూర్తి హక్కులు కల్పిస్తున్నట్టుగా 4 లేబర్ కోడ్ లను తీసుకోని రావటం అంటే కార్మిక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఉండని వరున్నారు.ఇకనైనా కార్మిక ప్రయోజనాల కోసం పాలకులు ఆలోచించాలని,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ,లేని పక్షంలో కార్మిక వర్గాన్ని సమీకరించి మిలిట్ అండ్ పోరాడాలి కూడా సిద్ధం అవుతామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సారయ్య, పెగడపల్లి రాజనర్సు, కోండి శ్రీనివాస్,దావూ రమేష్,ఈ నరేష్, రత్న కుమార్, కొండి శ్రీనివాస్,గుండేటి మల్లేశం, ఎం కొమరయ్య ఎస్ ప్రసాద్,రామచందర్,రాయపోచం, సంతోష్,మల్లేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి పూజలు

**కాలేశ్వరం నవంబర్ 26 ( డిడి 9వార్త)**

భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం నాడు సుబ్రహ్మణ్య షష్టి పూజలు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానం ఉప ప్రధాన అర్చకుడు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ మహేష్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు





## నూతన పవర్ ప్లాంట్ కై కృషి చేసిన ఎమ్మెల్యే

- **కృతజ్ఞతలు తెలిపిన గుండేటి శంకర్**

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 26:**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో నూతన పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం ఆమోదం తెలిసేలా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించి ప్రభుత్వం చే తీర్మానం800మెగా వాట్స్ విద్యుత్ కేంద్రం చేయించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క ఐటి శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ ధన్యవాదాలు తెలుపడం జరిగింది భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచన చేసి చీకటిమయమైతున్న రామగుండంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వాన్ని మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చిత్తశుద్ధి కృషిని ప్రతి ఒక్కరూ జీవితాంతం ఈతరమే కాదు భవిష్యత్ తరాలు కూడా దేవుడిలా ఆరాధిస్తారని నిజంగా మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఏ పని చేసినా తాత్కాలిక ఉపయోగాల కోసమే కాకుండా చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పనులు చేస్తున్నారని ఆ భగవంతుడు వారికి వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వాన్ని చల్లగా దీవించాలని ఈ దెబ్బతో ప్రతిపక్ష నాయకులకు నూకలు చెల్లాయని ఇక మీదట ఎవరైనా మా నాయకుని పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజలే బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా నాయకులు గుండేటి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తొద్దు

- **జిల్లా సివిల్ సప్లై అధికారి కిరణ్ కుమార్**

**భూపాలపల్లి నవంబర్ 26 ( డిడి 9వార్త )**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకూడదని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం నాడు ఆయన సీఎస్సీ రాములు, యూడీఆర్ఐ అధికారులతో కలిసి గాంధీనగర్, బుద్ధారం, ఘన్‌పూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎఫ్ఏక్యూ (FAQ) ప్రమాణాల మేరకు మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే సంబంధిత బియ్యపు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని, కేంద్రాలలో తూకం, బిల్లింగ్, రవాణా ప్రక్రియలను పర్యవేక్షిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా పూర్తిస్థాయి బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ సురేందర్ రెడ్డి ఉన్నారు.

# మేడారం భక్తులకు తాగు నీళ్లేవి...?

- **ఇంకా కొలిక్కి రాని చేతిపంపు ల పనులు,,,**
- **చెట్లకింద విడిదిచేసిన భక్తులకు చేతిపంపునీల్లే లేవు,,**
- **బయటనుంచి క్యాన్లలొ తెచ్చు కొని దాహం తీర్చుకునె..**
- **శివరాంసాగర్ చెరువు ప్రధాన రోడ్డుకు గల చేతిపంపు అద్వాన్నం,,**



**ఏటూరునాగారం క్రైం నవంబర్ 27( డిడి9 వార్త)**

మేడారం వచ్చె భక్తులకు తాగునీల్లేవని ప్రశ్నిస్తున్నారు, రోడ్డువెంబడి గతంలొ ఏర్పాటుచేసిన చేతిపంపులను మరమ్మత్తులు చేపిస్తె ప్రస్తుతం వినియెగం లోకివచ్చేటివి, ట్యాంకులు కట్టిస్తున్నాం అంటె అవపూర్తయె దాకభక్తులు ఉండుండి అనేవిధంగా ఆర్ డబ్ల్యూ,ఎస్ అధికారులు వ్యవహరిస్తున్నారనె విమర్శలు లేకపోలేదు, జాతరకు వచ్చినభక్తులు చెట్లకింద చిలకలగుట్ట వద్ద కొత్తూరు సమీపంలొ నార్లాపురం చింతలక్రాస్ ,ఆర్టీసిబస్టాండులొ చెట్లుకింద భక్తులు ఆడివంటా వార్పు చేసుకుంటున్నారు. దాహంవేసినీళ్లు తాగు దామనుకుంటె నీళ్లసౌకర్యం లేకభక్తులు ఇబ్బందులు పడుతున్నారు, బయటనుంచి క్యాన్లలొ కొనుకొనిదాహం తీర్చుకుంటున్నారు కొన్నిచేతిపంపులు శివరాంసాగర్ చెరువు సమీపంలొ రోడ్డుపక్కనె చేతిపంపు ఉంది దానిచుట్టు చెత్తా,చెదారం ఉంది, ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు ఎడమపక్కన మరొకటి పనిచేయడం లేదు వీటిని మరమ్మత్తులు చేయలేదు, అదికారులు చూడటంలేదు,

# పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**భూపాలపల్లి నవంబర్ 26 ( డిడి 9వార్త )**

బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం 10.30 గంటల లోపు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1 వ తేదీన అప్పీళ్లు,






2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 25 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు.

ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. మొదటి విడతలో 4 మండలాల్లోని 82 గ్రామపంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారి విధులు చాలా కీలకమని ఎన్నికలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విదులపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి , డిపిఓ శ్రీలత ఎంపీడీవోలు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎస్ కే యం

- **కేంద్ర ప్రభుత్వ రైతు ప్రజా వ్యతిరేక విధానాల పైన**
- **ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా అఖిలభారత సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి తేదీ 9.12.2021 సంవత్సరం భారత రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లుగా గిట్టుబాటు ధరల చట్టం చేయాలని. రైతులకు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని తీసుకురావాలని. మైక్రో ఫైనాన్స్ దోపిడిని అరికట్టాలని. కార్మికుల శ్రమను దోచుకునే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని. 2025




విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని. స్మార్ట్ మీటర్లను పెట్టవద్దని. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని. అమెరికా జి 7 దేశాల దిగుమతి వ్యవసాయ ఉత్పత్తుల పైన శుంకాలను ఉంచాలని. వివిధ పంటల పైన తేమ శాతాన్ని 12 నుండి 20 వరకు పెంచాలని. పత్తి మొక్కజొన్న సోయాబీన్ తదితర పంటలను దిగుమతిని వ్యతిరేకించాలని. తదితర డిమాండ్లను పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రం కార్యక్రమంలో అఖిల భారత రైతు సమైక్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి వాంకుడోత్ వెంకట్రాం హజ్ మీరా హనుమ. విద్యాసాగర్ రెడ్డి బచ్చు వేణు వాసుదేవ రెడ్డి ఎండి రజాక్. తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల అణచివేతకు కుట్ర

- 46 జీవో ను రద్దు చెయ్యాలి
- బీసీ జేఏసీ చైర్మన్ పైడిపెల్లి రమేష్



**భూపాలపల్లి నవంబర్26 ( డిడి 9వార్త)**

బీసీలను రాజకీయా ఆర్థిక సామాజిక రంగంలో అణచివేసేందుకు అగ్రవర్ణ పాలకులు కుట్రలు చేస్తున్నారని అందులో భాగమే జీవో నెంబర్ 46 అని బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవికుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. రిలే నిరాహార దీక్షలకు ముందు భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం దీక్ష శిబిరం వద్ద బీసీ జేఏసీ జిల్లా చేర్మెన్ పైడిపెల్లి రమేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్ ల ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి కమిటీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపు మేరకు దీక్షను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీ అమలు అయిన తర్వాతనే ఏ ఎన్నికల నైనా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. జిఓ 46 తో బీసీ లను రాజకీయ సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిఓ నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వంమే ఇప్పుడు జీవో నెంబర్ 46 ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందని జీవో నెంబర్ 46 ను రద్దు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల పోరాటం ఆగదని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల చీకటి ఒప్పందం తోనే ఆగ మేఘాలతో జీవో నెంబర్ 46 తీసుకొచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచులుగా చేయడానికి అగ్రకుల నాయకులు బీసీలను రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసే సందర్భంలో రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెడుతున్నాయని సర్పంచులను సైతం రాష్ట్రంలో అగ్రకులాలకే కట్ట పెట్టాలనే కుట్రతోనే 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న బీసీలకు పోరాటాలు కొత్త కాదని సాధించేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను రద్దుచేసి రేపు జరగబోయే పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ అందే భాస్కర చారి, కోకన్వీనర్లు బర్ల గట్టయ్య, అమృత అశోక్ కురుమ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి కుసుమ రాము, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు కౌటం రవి పటేల్, సేవలాల్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ నాయక్, బిజెపి భూపాలపల్లి అధ్యక్షుడు గీసా సంపత్ కుమార్, బిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్, సామాజిక ఉద్యమ కారుడు శిలపాక హరీష్, బీసీ సంఘం నాయకులు ఎంజాల రమేష్,మాధవ చారి, తీగలా సంతోష్, మైనార్టీ నాయకులు బాబర్ పాషా,బీసీ మహిళా నాయకులు పుట్టపాక పుష్ప, లక్ష్మి,పద్మవతి, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి



- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**కాళేశ్వరం నవంబర్ 26 . ( డిడి9 వార్త )**

దక్షిణ కాశిగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని బుధవారం రోజున భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ దర్శించుకున్నారు. అయన కు ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భ గుడిలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ, రానున్న స్థానిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు జిల్లా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలు పలు చోట్ల గుర్తించినట్లు, అక్కడ ప్రత్యేక పోలీస్ బలగాలను నియమించి నిఘా మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికలను అందరూ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. ప్రజలు మంచి నాయకుడిని తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచించిన ఆయన, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లయితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మహాదేవపురం సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి లు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలోని 09 మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు.
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేయాలి
- నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ శ్రీధర్, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం 10.30 గంటల లోపు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావు లేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాలని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ వెంకటేష్, డీ.పీ.ఓ శ్రీధర్, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# భూక్య జంపన్న ఉచిత కంటి శిబిరం విజయవంతం

**డీ డీ వార్త, ములుగు బ్యూరో :**

బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా 23వ సారి ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి వివిధ మండలాల నుండి గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు కంటి పరీక్షలు చేయగా 36 మందికి కంటి లోపాన్ని గుర్తించి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ జంపన్న ని నిండు మనసుతో ఆశీర్వదించారు. అదేవిధంగా భూక్య జంపన్న మాట్లాడుతూ నేను పుట్టిన నా ములుగు గడ్డకు సేవ చేసే భాగ్యం నాకు కలిగినందుకు నేను సంతోషిస్తున్నానని అన్నారు. అలాగే నేను ప్రతి పేదవాడికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఏ సమస్య వచ్చినా నా వంతు సహకారాన్ని అందిస్తానని, అలాగే మరికొన్ని ఉచిత వైద్య శిబిరాలు ప్రతి గ్రామ గ్రామాలలో నిర్వహిస్తానని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు అతి త్వరలో మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



# ఎస్పీని కలిసిన డి టి వో

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ములుగు జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ని ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది.



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పస్రా సీఐ, ఎస్ఐ

**ములుగు క్రైమ్ బ్యూరో డి డి 9 వార్త**

గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల ఏర్పాట్లను భాగంగా తీసుకుని గోవిందరావుపేట మండల పరిధిలో ఉన్న నామినేషన్ కేంద్రాలు—పస్రా, గోవిందరావుపేట, చల్వాయి, దుంపెల్లిగూడెం, కర్లపల్లి—లను ఈ రోజు పస్రా సీఐ పి. దయాకర్ మరియు ఎస్ఐ ఏ. కమలాకర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు ప్రతి కేంద్రంలో నామినేషన్ ప్రక్రియకు అవసరమైన బందోబస్తు, సిబ్బంది ఏర్పాట్లు, ప్రజల రద్దీ నిర్వహణ, భద్రతా ప్రమాణాలు వంటి అంశాలను సమీక్షించారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన సూచనలు చేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు.

# భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగులకు హాస్పిటల్ బిల్లింగ్‌లో ఉచిత శిక్షణ ఐటీడీఏ పీఓ బి రాహుల్

**భద్రాచలం, నవంబర్ 26 డిడి 8 వార్త**

ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ , భద్రాచలం ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్, హైదరాబాద్ ద్వారా హాస్పిటల్ బిల్లింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ఆరోగ్య సంరక్షణ (ప్రైవేట్) రంగంలో ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన వెల్లడించారు. శిక్షణ సమయంలో మహిళలకు మాత్రమే ఉచిత వసతి మరియు భోజనం కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్హత ఏదైనా డిగ్రీ. తో పాటు 18 నుండి 26 సంవత్సరాల మధ్య ఉండాలి అని తెలిపారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతి యువకులు తమ విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 29న ఉదయం 10:00 గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.మరిన్ని వివరాల కొరకు 6302608905, 8247255859 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



# మనువాదుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

- **కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ప్రపంచంలో అత్యంత గొప్ప ప్రజాస్వామ్యాన్ని హక్కులను దేశానికి అందించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్న మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంబాల మురళి రత్నం ప్రవీణ్ లు పిలుపునిచ్చారు.

76 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగంలోని సామ్యవాద లౌకిక అనే పదాలను తొలగించడం కోసం కుట్రలు చేస్తుందని భారత రాజ్యాంగాన్ని ఈ దేశ ప్రజలందరూ తమకు తాముగా సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ఏర్పరచుకొని రాజ్యాంగంలో పొందుపరచుకొని తమకు తాముగా సమర్పించుకున్న రాజ్యాంగ హక్కులను అధికారం ఉంది కదా అని ఎవరో రద్దు చేస్తామంటే ఊరుకునేది లేదని తెలియజేశారు.

ఈరోజు దేశంలోని పాలకులు రాజ్యాంగాన్ని మార్చివేసే కుట్ర చేస్తున్నారని రాజ్యాంగం ద్వారా ప్రజాప్రతినిధుల గా ఎన్నికైన వారు ఈరోజు రాజ్యాంగంలోని అంశాలను నిర్వీర్యం చేసే విధంగా మాట్లాడుతూ ప్రజలందరూ అభద్రత భావానికి గురయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మను ధర్మ శాస్త్రం మనుషులందరూ సమానం కాదని శూద్రులను దళితులను మహిళలు ద్వితీయ శ్రేణి, పౌరులను అసమానతలు సృష్టించిందని కానీ భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని కులమత ప్రాంతా లింగ బేధం లేకుండా మనుషులందరూ సమానమేనని చాటి చెప్పడం సామాజిక మార్పుకు నిదర్శనం అన్నారు. మధ్య యుగాల కాలం నాటి మను ధర్మం వైపు దేశాన్ని వెనక్కి తీసుకెళ్లడానికి దేశంలో ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో కృషి జరుగుతుందన్నారు.దీనివల్ల దేశంలో పేద ప్రజల మధ్య అనైక్యత సృష్టించబడి అసమానతలు సృష్టించబడి సాటి మనిషిని మనిషిగా చూడలేని నీచత్వం వైపు ప్రయాణం చేస్తుందన్నారు. ఈ దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకుల విధానాలు ప్రజలకు శాపంగా మారాయని చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 వ్యక్తి గౌరవం ఆత్మ గౌరవంతో తలెత్తి స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిందని, ఆర్టికల్ 21(ఏ )విద్యా హక్కు ఆరు నుండి 14 సంవత్సరాల పిల్లలకు నిర్బంధ ఉచిత విద్య నేర్పుట ప్రభుత్వ బాధ్యత అని పేర్కొందన్నారు ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిషేధించిందని అయినప్పటికీ దేశంలో దళితుల పై దాడులు దౌర్జన్యాలు సాంఘీక బహిష్కరణలు దిన దినం పెరుగుతున్నాయని అన్నారు. బిజెపి 12ఏళ్ల పాలనలో దళితులపై 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు పెరిగాయని చెప్పారు. ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై అత్యాచారాలు హత్యలు పెరిగాయను చెప్పారు. ఆర్థిక స్వావలంబన కల్పించే విధంగా రాజ్యాంగం లోనే రూపకల్పన చేసినప్పటికీ ఆయా ఆర్థిక ఫలాలు పేద మధ్యతరగతి ప్రజలకు అందడం లేదని దానివల్ల వారు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని భావి భారత పౌరులకు ఎదగాల్సిన పిల్లలు చదువులేకపోతున్నారని కార్మికులుగా మారుతున్నారన్నారు. ఈ విధానాలపై రాజ్యాంగ రక్షణ కోసం కెవిపిఎస్ ప్రజలను కలుపుకొని చైతన్యవంతం చేస్తామన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం కేవీపీఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంటి రమేష్, జనార్ధన్, రాజశేఖర్, కుమారస్వామి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యం

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 26:**



గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో విశిష్టమైనదని అన్నారు. చిన్న చిన్న ప్రపంచ దేశాలు వారి రాజ్యాగాల్ని మార్చుకుంటున్నా ఇంత సువిశాల భారతదేశాన్ని సమగ్రంగా ఉంచడంలో మన రాజ్యాంగం పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు. రాజ్యాంగ రూపకల్పనకై విశేష కృషి చేసిన భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుడని, దార్శనికుడని కొనియాడారు. అందరూ రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించుకుని సమగ్రత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ సాంబశివ రావు మాట్లాడుతూ మన రాజ్యాంగ ప్రవేశిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదని చెబుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ మరియు ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ లకు అందజేసిన మహత్తర ఘట్టం గురించి వివరించారు.రాజనీతి శాస్త్రం అధ్యాపకులు డా జి రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగం జాతికి సమర్పించే గొప్ప సందర్భంలో అల్లాడి కృష్ణ మొదలగు వారు ఈ ఉత్కృష్ట రచన కోసం అంబేద్కర్ చేసిన కృషి ని మెచ్చుకుంటూ మాట్లాడిన ప్రత్యేక సందర్భాన్ని గుర్తు చేశారు. ఇందులో ప్రస్తుతం 2025 ప్రకరణలు (ఆర్టికల్స్), 470 భాగాలు,15 షెడ్యూల్స్ తో విశిష్టత కలిగి ఉందని చెప్పారు. వీ ప్రసంగం తదనంతరం మొదటి సంవత్సరం విద్యార్థి దోమల ఓం ప్రకాష్ తయారు చేసిన రాజ్యాంగ ప్రవేశిక పోస్టును విడుదల చేసి డా జి రామకృష్ణ అందరితో భారత రాజ్యాంగ ప్రవేశికను ప్రతిజ్ఞ లా చెప్పించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా జి. సుబ్బారావు, లెఫ్టినెంట్ బి. తిరుపతి, డా. జి శారద, శ్రీమతి పి. సవిత, శ్రీ వి. ఆంజనేయులు, డా. ఏం నరేష్, డా. అజయ్ కుమార్, డా. ఏ సురేష్, శ్రీ కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ డా నరేష్, అధ్యాపకేతర సిబ్బంది కే శ్రీనివాస్, శ్రీలత, జలజా, సతీష్, షకూర్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఘనంగా వికలాంగుల హక్కుల ఆవిర్భవ దినోత్సవం రోగులకు పండ్ల పంపిణీ

**మహాదేవపురం నవంబర్ 26 ( డిడి వార్త )**

మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి 18 సంవత్సరాలు నిండిన తరుణంలో మండలంలో ఘనంగా వికలాంగుల హక్కుల పోరాటాసమితి ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు మీర్జా ముస్తాక్ బెగ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సమాజంలో వికలాంగుల కోసం పోరాటం చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే కేవలం అది మందకృష్ణ మాదిగ తప్ప మరొక్కరు లేరని ఆయన వల్లనే 200 పింఛన్ నుండి 4000వరకు ఫించను పెంచి పోరాటం చేసిన మహా గొప్ప మానవత వాదని అన్నారు. వికలాంగుల కోసం మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు చేసి ఆత్మ గౌరవం సంపాదించిన వ్యక్తి అన్నారు. అనంతరం వివెచ్ పిఎస్ నాయకుడు . సామాజిక ఆసుపత్రిలో రోగులకు డాక్టర్ నికిత రెడ్డి చేతుల మీదుగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వీ ఎచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య. మహేష్ వికలాంగులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు



# కాటాపురం రోడ్డుబాగాలేకనె ప్రయణికులు అవస్థలు..!!

- రోడ్డుపై చెట్టుపడె,,,, వాహనాలు నిలిచె,
- గంటపాటు రోడ్డుపై నిలిచిన బస్సు ,ఇతరవాహనాలు,,
- ప్రయణికులు,యువకులసాహయంతో కొమ్మను తొలిగించె,,
- రోడ్డువెడల్పు లేకనె ప్రయణికుల అవస్థలు,,



**ఏటూరునాగారం క్రైం నవంబర్ 26 (డిడి 9 వార్త)**

మండలకేంద్రంనుంచి కాటాపురం వెల్లెరోడ్డుకు బంజర వద్దసాయంత్రం 4 గంటలకు చెట్టుకొమ్మ పడింది. వాహనాలు నిలిచిపోయాయి. తాడ్వాయి నుంచి రంగాపురం వెల్లె ఆర్టీసిబసు అక్కడికి పోగానే నిలిచింది,దీంతోపాటు ప్రవేటువాహనాలు నిలిచాయి, గంటపాటు ప్రయణికులు ఇబ్బందులు పడ్డారు. కొమ్మను నరికితొలగిద్దామంటె గొడ్డలి కొడవలి లేక ఏముచేయలొ తోచలేదు, వాహనాలలోని యువకు ఆర్టీసి డ్రైవర్ శివ,యువకులు బెల్లంకొండ సురేష్ కుమార్ ,వడ్డకొండ సాయి మరికొందరు యువకులు కొత్తూరుకు చెందిన పెద్దమనిషికొమ్మను తలా ఓకవైపున పట్టిరోడ్డుపక్కకు తొలిగించారు, ఇమ్మడిగూడెం నుంచి తాడ్వాయి దాక రోడ్డువెడల్పులేదు చెట్టువిరిగి పడినా, యాక్సిడెంట్ జరిగినా గంటలతరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి, రోడ్డుమరమ్మత్తలకు ప్రభుత్వం నిధులను మంజూరిచేసింది.కాని అధికారులు పట్టింపులేకుండా పోయింది, కాంట్రాక్టర్ నిర్లక్షంగా వ్యవహరిస్తూన్నాడు అందువల్లనె రోడ్డువెడల్పు కాలేదు, మేడారం మహ జాతర వచ్చింది ఇప్పుడైన ఆ రోడ్డును అభివృద్ధి చేయాలని 28 గ్రామాల ప్రజలు యువకులు, మహిళలు, ఉద్యోగులు, రైతులు కోరుతున్నారు, వర్షాకాలంలొ ఈ రోడ్డుపై చెట్లుపడిన దాఖలాలు ఉన్నాయి, పాప పోలీసులకు ఎవరైనా సమాచారం తెలపగనె వర్షంలోనైనా చెట్టునుతొలగించేది ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బంది సాంబయ్య పూజారిరమేష్, ఆర్మీరమేష్, వెంకన్న, తాడ్వాయి యువకుడు గున్ను, ఇర్పనాగేష్ తొకలసి సేవలందించారు, రాత్రి,పగలులేకుండా ఎన్నోదఫాలుగా పనులుచేసి ప్రయణికులకు సౌకర్యం కల్పించారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో....
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, స్వీకరించిన నామినేషన్ లను పరిశీలన చేసి నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని, అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీల నాయకులు , ప్రజా పతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డీపీఓ శ్రీధర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటీడీఏలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- అంబేద్కర్ కృషిని స్మరించుకున్న అధికారులు



**భద్రాచలం, నవంబర్ 26 (డిడి 9 వార్త)**

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే ఉద్దేశంతో భారత రాజ్యాంగం రూపొందించబడిందని భద్రాచలం ప్రభుత్వ ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రతి పౌరుడికి హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ రెండు సంవత్సరాల, రెండు నెలల, 18 రోజులు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడి, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను ప్రసాదిస్తోందని, దీని కారణంగానే దేశంలో ప్రజాస్వామ్యం సజీవంగా ఉందని, ప్రతి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. ఈ రాజ్యాంగం మనందరికీ భావ ప్రకటన, నమ్మకం, విశ్వాసం మరియు ఆరాధన స్వేచ్ఛను ఇచ్చిందని పేర్కొన్నారు. అధికారులు గిరిజనులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించి, వారి జీవనోపాధికి తోడ్పడినప్పుడే ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ అంబేద్కర్ చిత్రపటాలను యూనిట్ అధికారులకు అందించారు. అనంతరం యూనిట్ అధికారులు సిబ్బంది కలిసి సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజును శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏవో సున్నం రాంబాబు, ఇతర యూనిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చిరుతపల్లి బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం..

- 34 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు.

**నవంబర్ 26 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో చిరుతపల్లి బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాల మరియు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామంలో గర్భవతులు, బాలింతలను పరీక్షించి వారికి సంబంధించిన మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి.. వారికి అవసరమైన నెలవారి మందులను అందజేయడం జరిగింది. వీరు క్రమం తప్పకుండా మందులను వాడాలని సూచించడం జరిగింది. అనంతరం బాలిక ఉన్నత ఆశ్రమ పాఠశాలలో 34 మంది విద్యార్థినిలకు సాధారణ పరీక్షలు నిర్వహించి.. వారికి జ్వరం, దగ్గు, గొంతు నొప్పి కి సంబంధించి మందులు అందజేయడం జరిగింది. విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రిమి కీటకాల నుండి జాగ్రత్తగా ఉండాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి తో పాటు హెచ్.ఎం ఉష, హెచ్.ఈ.ఓ కోటిరెడ్డి, స్వప్న ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం సరస్వతి,విద్యార్థులు ఆశ్రమ పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, కార్యదర్శి..

**నవంబర్ 26 డిడి9 వార్త వెంకటాపురం.**

అధైర్య పడొద్దు అండగా ఉంటామని నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బట్ట నాగేందర్. వెంకటాపురం మండలంలో వీరభద్రారం గ్రామం గల మునిగల శ్రీరామచంద్రమూర్తి గత కొన్ని సంవత్సరాల కాలం నుండి పోలియో వ్యాధితో బాధపడుతూ కుటుంబ పోషణకై ఇబ్బంది పడుతున్నారు అన్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం.. తమ వంతు సాయం కింద 3000 వేల రూపాయల నగదు, 25 కేజీల బియ్యం అందజేసి నిరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరూ ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం...

**నవంబర్ 26 డిడి 9 వార్త వెంకటాపురం.**

సుబ్రహ్మణ్య షష్టి పర్వదినం సందర్భంగా వెంకటాపురం మండలంలోని అనేక ఆలయాల్లో వేకువజాము నుంచే భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలకు బారులు తీరారు. పెద్ద సంఖ్యలో భక్తులు చేరడంతో ఆలయాలు సందడిగా మారాయి. మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరల వారికి ప్రత్యేక పూజలను అర్చకులు శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మధ్య భక్తి శ్రద్ధలతో కల్యాణ మండపంలో నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామివారి నీరాజనాల మధ్య జరిగిన ఈ కళ్యాణోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు



హాజరై .. స్వామి వారి ఆశీస్సులు పొందినారు. కళ్యాణ క్రతువును అర్చకులు అవసరాల రామశర్మ శాస్త్రుత్తంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# అంతరించిపోతున్న గిరిజన సంస్కృతికి అద్దం భద్రాచలం ట్రైబల్ మ్యూజియం వైస్ ప్రిన్సిపాల్ అనిరుద్ ప్రశంస

**భద్రాచలం, నవంబర్ 26, (డిడి 9 వార్త)**

నేటితరం బాలబాలికలకు తాతల కాలం నాటి గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లను పరిచయం చేసే విధంగా భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో మ్యూజియం రూపకల్పన చేసిన ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ను సారపాకలోని అనిరుద్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ తిరుపతమ్మ ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం నాడు బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన అనిరుద్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ పాఠశాల నుండి సుమారు 200 మంది విద్యార్థులు, 6 గురు ఉపాధ్యాయులు ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ తిరుపతమ్మ మాట్లాడుతూ, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని, కళాఖండాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగు మరియు ఇంగ్లీషులో వాటి చరిత్రను ముద్రించి ప్రదర్శించడం వలన చిన్నారులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగిందని తెలిపారు. మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశాన్ని స్పష్టంగా తెలియజేయడం బాగుందని, పాఠశాలలకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా సందర్శన అవకాశం కల్పించడం వలన పిల్లలలో మేధాశక్తి పెరిగి, గిరిజన సంస్కృతిపై పూర్తిస్థాయిలో తెలుసుకుంటారని ఆమె పేర్కొన్నారు. పాతతరం గిరిజనులు వాడిన పనిముట్లు అద్భుతంగా ఉన్నాయని, అలాగే చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా స్థలం, బోటు షికారు కొలను కూడా చాలా బాగున్నాయని అన్నారు. గిరిజనుల వేషధారణ, కోయ భాష కనుమరుగు కాకుండా భాష యొక్క అంతర్యాన్ని మర్చిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఐటీడీఏ పీఓ బి. రాహుల్ చేస్తున్న కృషికి పాఠశాల తరపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, రాధిక, చైతన్య, సంధ్య, ఆయాలు చుక్కమ్మ, ఉమా మరియు మ్యూజియం నిర్వాహకులు మాధవి పాల్గొన్నారు



# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 26, డిడి9 వార్త**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఐడిkఓసి సమావేశ మందిరం నుండి బుధవారం డీ.ఎల్.పీ.ఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావు లేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో




తో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ pబాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డిప్యూటీ కలెక్టర్ మురళి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిపిఓ సుధీర్,అనూష, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫెయిర్ విద్యార్థుల సృజనాత్మకత అద్భుతం ఐటీడీఏ ఏసీఎంఓ రమేష్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 26 ( డిడి9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సెయింట్ మేరీ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ఎగ్జిబిషన్ సెంటర్ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు బుధవారం నాడు సందర్శించడం జరిగిందని భద్రాచలం ఐటీడీఏ పీఎంఆర్సీ ఏసీఎంఓ రమేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఏసీఎంఓ రమేష్ జిల్లాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ



పాఠశాలల విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులు, నమూనాలు, నివేదికలను దగ్గర నుండి నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల వినూత్న ఆలోచనలు, శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ తరహా ప్రాజెక్టులు భవిష్యత్తు శాస్త్రవేత్తలకు బలమైన పునాది అవుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై మరింత ఆసక్తి పెంచుకోవాలని, శాస్త్రీయ దృక్పథంతో సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు ఆయన సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఏసీఎంఓ రమేష్ అభినందించారు.

# అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు జి ఎమ్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా...

**మణుగూరు.నవంబర్26 (డి డి 9వార్త)**

దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మణుగూరు ఏరియా సింగరేణి జిఎం కార్యాలయం వద్ద సింగరేణి కార్మికులు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్ అధ్యక్షతన జరిగిన సభలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు వత్సవాయి కృష్ణంరాజు ఐ ఎన్ టి యు సి, రామ్ నరసయ్య ఎఐటియుసి, వి వెంకటరత్నం సిఐటియు, నాగేల్లి వెంకట్ టీబీజీకేఎస్, ఏనుగు చంద్రారెడ్డి ఐ ఎఫ్ టి యు, ఆర్ మధుసూదన్



రెడ్డి టీయూసీఐ, వెలగపల్లి జాన్ ఐఎన అసంఘటిత రంగం తదితరులు ధర్నానుద్దేశించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటితరంగా కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను మోడీ ప్రభుత్వం ఉపసంహరించకుంటే దేశవ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు, దేశవ్యాప్తంగా అమరుల త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాల రాస్తే ఊరుకునేది లేదని రాజకీయాలకు అతీతంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరాన్ని వారు గుర్తు చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జీఎం దుర్గం రామచందర్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు సిల్వేరు గట్టయ్య, ఎస్ కుమారస్వామి, యస్ డి నా సర్ పాషా,పుల్లారావు, నాయుడు, జీవరత్నం, గంగాధర్,ఎం శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్వర్లు,నాగయ్య, ఇమాముద్దీన్, ఇంతియాజ్ పాషా, రాజశేఖర్, వీసం శ్రీనివాస్, సందీప్, సాయి నాదాచారి, మస్తాన్ , నరసయ్య, నాగేశ్వరరావు,భూక్యా రమేష్, ఆర్ ప్రసాద్, ఇమ్రాన్, మురళి. పద్దం శ్రీనివాస్, బంగారి పవన్,సాయి కృష్ణ,కాంటాక్ట్ కార్మికులు నాగరాజు,రావులపల్లి ముత్తమ్మ, సీత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 26:**

రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, బొంతల రాజేష్,, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నరసయ్య,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో. బుధవారం గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ రాజేష్ , అధ్యక్షతన,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ముఖ్య సలహాదారులు పులిమోహన్ ఆధ్వర్యంలో జరిగిన 76 వ రాజ్యాంగ అమలు దినోత్సవ j



మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి, తాండ్ర సదానందం,రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పులిమోహన్,. రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బి రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడారు దేశానికి రాజ్యాంగాన్ని అందించి దిశా నిర్దేశం చేసిన గొప్ప మహోన్నతుడు త్యాగశీలి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు, ప్రపంచ మేధావిగా దళిత బహుజన అనగారిన వర్గాలకు దిక్సూచిగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్, నేడు ప్రపంచానికే మార్గదర్శకుడయ్యారన్నారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సకలజనులు న్యాయం జరుగుతుందన్నారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినర్ ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందన్నారు ప్రపంచ దేశాల మార్గదర్శకుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను మనమంతా ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల కోసం పనిచేయల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాలకిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆకునూరి బాల అంకుష్, గద్దల శశి భూషణ్,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, బొచ్చు శంకర్ శనిగరపు పోచయ్య,. మహంకాళి శంకర్ దయాల్ శర్మ, ఉదయ్ కుమార్, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు మాలెం మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, కో కన్వీనర్లు పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, సీనియర్ నాయకులు యాసర్ల చిరంజీవి, పుల్లూరి మహేందర్, జిల్లా నాయకులు, పొన్నగంటి రాజనర్సు, దాసరి రామస్వామి, పోగుల రంగయ్య, ఇండిపెల్లి రవీంద్ర కుమార్,. పెగడపల్లి నారాయణ,బూడిద సమ్మయ్య,మేకల సురేష్, పానుగంటి రాజలింగం, ,బాదేవెంకటేశం దొమ్మటి శేఖర్, కలువల మహేందర్, జిలకర రామస్వామి, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శ్రీకాంత్, కనుక గణేష్,మహిళా నాయకురాలు , ఇరుగురాల భాగ్యలక్ష్మి, దేవ భారతి. తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు,



# ఎస్జిఫ్ అండర్14 క్రికెట్ సెలక్షన్స్‌లో చేతన అకాడమీ సత్తా

- **ఏడుగురు క్రీడాకారులు ఎంపిక**

**భద్రాచలం, నవంబర్ 26 ( డిడి9 వార్త )**

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 క్రికెట్ జట్టు ఎంపికలు లో భద్రాచలం పట్టణానికి చెందిన 'చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ' క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. స్థానిక జూనియర్ కాలేజీ మైదానంలో బుధవారం జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక సెలక్షన్స్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని రెండు జిల్లాల నుంచి మొత్తం 105 మంది క్రీడాకారులు ఉత్సాహంగా హాజరయ్యారు. వీరిలో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ నుండి పాల్గొన్న ఏడుగురు యువ క్రీడాకారులు జిల్లా జట్టుకు ఎంపికై సత్తా చాటారు. అకాడమీ క్రీడాకారుల ఎంపికపై కోచ్ కుప్పాల తేజ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన క్రీడాకారులందరినీ ఆయన అభినందించి, భవిష్యత్తు టోర్నమెంట్‌లలో రాణించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం భద్రాచలంలోని యువ క్రికెటర్లకు, చేతన అకాడమీకి గర్వకారణంగా నిలిచింది.

# అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ వితరణ

**కరక గూడెం నవంబర్ 26 డి డి 9 వార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు ఎల్లు సోమిరెడ్డి మరియు కరకగూడెం మండల అధ్యక్షులు సిరి శెట్టి కమలాకర్ గారి ఆధ్వర్యంలో 22 క్వింటాల బియ్యాన్ని పంబ వాలి లో జరుగు అన్నదాన కార్యక్రమానికి పంపించనున్నారు అఖిలభారత చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో సభ్యులు ఏడుకొండలు స్వామి సురేష్ స్వామి శ్రీనివాస్ స్వామి చందా మధు స్వామి గుమ్మడవెల్లి శ్రీను స్వామి గుమ్మడవెల్లి కృష్ణ స్వామి చీకటి బిక్షపతి స్వామి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు



# రామగుండం ఎన్‌టిపిసీ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- **రాజ్యాంగ ప్రాముఖ్యతపై ఈడీ చందన్ కుమార్ సమంతా ఉద్బోధన**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 26(డిడి9 వార్త):**

రామగుండం ఎన్‌టిపిసీ లో రాజ్యాంగ దినోత్సవాన్ని కాకతీయ ఆడిటోరియంలో ఘనంగా, దేశభక్తి భావంతో నిర్వహించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, టౌన్షిప్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజ్యాంగంలో నిక్షిప్తమైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలకు తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. ఉదయం 11 గంటలకు జరిగిన కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈడీ చందన్ కుమార్ సమంతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హాజరయ్యారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి చీఫ్ గెస్ట్ పూలమాల అర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా స్కూల్ విద్యార్థులు రాజ్యాంగ హక్కులు, కర్తవ్యాలపై అవగాహన కలిగించే అద్భుతమైన స్కిట్‌ను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శన సందేశాత్మకంగా, ఉత్సాహభరితంగా ఉండి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. అనంతరం ఈడీ చందన్ కుమార్ సమంతా ప్రసంగిస్తూ, భారత రాజ్యాంగం నేటికీ ఎందుకు ఎంతో ప్రాముఖ్యమైనదో వివరించారు. సమాజ, వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో రాజ్యాంగ సూత్రాలను పాటించాలని అన్ని వర్గాల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా మార్కండేయ శివాలయంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

- **అభిషేకాలు, హోమాలతో సందడిగా మారిన ఆలయ ప్రాంగణం**

**పెద్దపల్లి బ్యూరో, నవంబర్ 26(డిడి9 వార్త):**



స్థానిక మార్కండేయ కాలనీ లోగల మార్కండేయ శివాలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు భక్తిపూర్వకంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రధాన అర్చకులు చిగురాల రాఘవాచార్యులు నేతృత్వంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మార్కండేయ శివాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరూ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారి రాజమల్లు, కోశాధికారి గడ్డం రవి గౌడ్, సలహాదారులు కొండి లక్ష్మీపతి, తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, పినబోయిన కొమురయ్య, ఆర్.ఎస్. మూర్తి, దారా శ్రీనివాస్, సిరిపురం రమేష్, బొద్దుల వేణు, ఓదెల రాజేందర్, తోకల మల్లయ్య, స్వరూప, బత్తుల నారాయణ, గట్టయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తాడ్వాయి ( నవంబర్ 26 డిడి 9 వార్త ) :-**

మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ..రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పెడాకుల అశోక్ సూచనల మేరకు.... పార్టీ ఎవరికీ టికెట్ ఇచ్చిన సమన్వయంతో ప్రతీ ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని నాయకులకు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సర్పంచ్ , వార్డ్ మెంబర్స్ అభ్యర్థులు ఆశావాహులు పార్టీ యొక్క నియమ నిబంధనలు దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం కష్టపడి ప్రతీ ఒక్క అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు. అదేవిదంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కటి ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులను , కార్యకర్తలను కోరారు....



## ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సలు (ఫాకో. కోత, కుట్టు లేకుండా.) విజయవంతం

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 26:**

కమాన్ పూర్ లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తా గౌడ్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ కు చెందినవారికి ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సల (ఫాకో..కోత,కుట్టు లేకుండా ) కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించారు.వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారు.ఈ సందర్భంగా ఉచిత ఫాకో శస్త్ర చికిత్సలకు సహకరించిన చల్మెడ ఆనందరావు ఆసుపత్రి నేత్రవైద్య విభాగాధిపతి డా.రఘు కు కృతజ్ఞతలు తెలియజేశారు.డా.రఘు మాట్లాడుతూ ఫాకో శస్త్ర చికిత్సలు చేసుకున్నవారు పది రోజుల్లో రోజువారి కార్యకలాపాలను ప్రారంభించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మగ్గిడి శ్రీలత,దేవి మల్లీశ్వరి పాల్గొన్నారు.

---

## షెడ్యూల్ ఏరియాలో 2018 ప్రకారం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదు ఇది రాజ్యాంగ విరుద్ధం

- **మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య**



**మంగపేట, నవంబర్ 26డీడీ 9వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల నోటిఫికేషన్ గురించి మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం మాట్లాడుతున్న గొప్ప వీరయ్య మాన్య సీమా పరిరక్షణ సమితి డోల్ దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు ఎన్నికల కమిషన్ కు గిరిజనులు షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్ పెసా చట్టం 1998 మరియు నియమాలు 2011 గుర్తుకు రావడం లేదా తెలంగాణ రాష్టంలో ఎస్సి, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ పై చేయబడిన 50% శాతం పరిమితిని తొలగించడానికి రాజ్యాంగ 81వ సవరణ చట్టం 2000 సంవత్సరంలో చేయబడినది ఇది రాజ్యాంగంలోని 16వ ఆర్టికలుకు 4బి క్లాస్ ను చేర్చడం ద్వారా లోపాన్ని సరిదిదింది 50% రిజర్వేషనులు మించరాదు అనే నియమం చెల్లదు రాజ్యాంగం 81వ సవరణ ద్వారా ఎంత శాతమైన రిజర్వేషనులు ఇవ్వవచ్చు ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ అఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో సుప్రీం కోర్ట్ తొమ్మిది మంది జర్జీల రాజ్యాంగ ధర్మశానం 6:3 మెజార్టీ తీర్పులో ఎస్సి రిజర్వేషన్ ఎస్టీ రిజర్వేషనులను వేరు వేరుగా చూడాలని తెలిపింది తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము 2018 ప్రకారము ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతము సర్పంచులు వార్డ్ నెంబర్లు నోటిఫికేషన్ చెల్లదు రాజ్యాంగ విరుదంగా నోటిఫికేషన్ ఇచ్చినారు షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతము షెడ్యూల్ ప్రాంతము పంచాయతీ రాజ్ పెసా చట్టము 1998 మరియు నియమాలు 2011రూల్ G.O నెంబర్ 66.తేది 24/03/2011ప్రకారము షెడ్యూల్ ప్రాంతము లో సర్పంచుల వార్డునెంబర్ల నోటిఫికేషన్ ఇవ్వాలి ఇవ్వవలసి ఉంది సర్పంచులు వార్డునెంబర్లు నోటిఫికెన్ తప్పు ఇచ్చారు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలు జీవోలు హక్కులు పెసా చట్టం ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, మన్య సీమ నాయకులు తాటి నాగరాజు, పునెం రాములు, తోలేం నరసింహారావు, అనేబోయిన సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు,

---



## తాడ్వాయి మండల కేంద్రము లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**తాడ్వాయి ( నవంబర్ 26 డిడి 9 వార్త) :-**

మండల కేంద్రంలో మండల నాయకులు బండారి చంద్రయ్య , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు గారి ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రపంచ లోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తను స్మరిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ....... ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు మాట్లాడుతూ.....సామాజిక న్యాయం , స్వేచ్ఛ , సమానత్వం , సౌభ్రాతృత్వం వంటి విలువలకు పెద్దపీట వేసిన డా. బీ ఆర్ అంబేద్కర్ గారినీ స్మరిస్తూ దేశ ప్రజలందరికి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు..... ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మాజీ ఎంపీటీసీ ఐర్పవడ్ల నారాయణ , సింగిల్ విండో డైరెక్టర్లు రంగరబోయిన జగదీష్ , లింగాచారి చక్రపాణి తదితర నాయకులు పాల్గొన్నారు.



## మంగపేట మండలం లో స్థానిక ఎన్నికలు జరగడానికి మోక్షం ఎప్పుడో

- **ఎన్నికల కమిషన్ మంగపేట మండలం మీద చొరువా తీసుకొని స్థానిక ఎన్నికలు జరిగే విదంగా చూడాలి**



**మంగపేట నవంబర్ 26డీడీ 9వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం 2013 ఎన్నికల నోటిఫికేషన్ మీద స్టే ఇచ్చినది కానీ ఇప్పుడు 25 /11/2025 నోటిఫికేషన్ ప్రకారం కోర్ట్ స్టే ఇవ్వలేదు కనుక మంగపేట మండలం లో స్థానిక ఎన్నికలు జరిపించాలి అని ఎస్సి బీసీ ప్రజా సంఘాల నాయకులు స్థానిక ఎన్నికలు లేక సుమారు 20 సంవత్సరాలు లేనట్లేన ఈ సారి స్థానిక ఎన్నికలు జరగకుంటే ఎమ్మెల్యే ఎన్నికలు ఎంపీ ఎన్నికలు జరిపిస్తే మంగపేట మండల ప్రజలు ప్రతి ఒక్కరు నోటకే ఓట్ వేస్తామని ప్రజలనుండి మాటలు వినుపిస్తున్నవి ఏదేమైనా సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానికులు ఎవరైనా పరవాలేదు కాను స్థానిక ఎన్నికలు జరుగలి మంగపేట గిరిజనులు మంగపేట ఏజెన్సీ అని గురిజనేతలు మంగపేట మండలం నాన్ ఏజెన్సీ అనీ వివాదం తో 15 సంవత్సరాలు పూర్తి అయింది కానీ కోర్ట్ లో ఉన్న విషయాన్నీ ఇంత వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఈ విషయం పై స్వందించక పోవడం మంగపేట మండల ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ఓబీసీ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు త్వరలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు మంగపేట మండలం విషయం పై స్వంధించి స్థానిక ఎన్నికలు జరిపించే విదంగా చొరువా తిసుకోవాలని గుగ్గిళ్ల సురేష్ మాదిగ విలేకర్ల సమావేశం లో మాట్లాడం జరిగింది సుప్రీం కోర్ట్ లో ఉన్నటువంటి కేసును త్వరగా ప్రభుత్వలు స్వందించి మంగపేట మండల కేంద్రంలో స్థానిక ఎన్నికలు జరిగే విదంగా చూడాలి ప్రజలు ఉద్యోగ పరంగా కానీ మండల అభివృద్ధి పరంగా కానీ ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ఓబీసీ ప్రజలు వెనుక పడడం జరుగుతుంది ఈ సారి స్థానిక ఎన్నికలు జరకుండా ఉంటే రాబోయే రోజులల్లో ఎమ్ ఎల్ ల్యే ఎన్నికలు గాని ఎంపీ ఎన్నికలు గాని ఇంక్కా ఎ ఎన్నికలు కూడా జరగకూడదు గుగ్గిళ్ల సురేష్ మాదిగ మంగపేట ప్రజా నాయకులు మాట్లాడడం జరిగింది బీసీ మండల నాయకులు గాదె శ్రీనివాస్ చారి, దంతానపల్లి నరేందర్, పరికి శ్రీనివాస్, యాసం హరీష్, పాలుగోన్నారు

---

## తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ (184/85) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం

**మంగపేట, నవంబర్ 26డీడీ 9వార్త**



తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు మరియు మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకుని సంవత్సరం పూర్తి అయినా సందర్భంగా మంగపేట మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనమైన నివాళులు అర్పించి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిడిపల్లి వెంకటేశ్వర్లు, విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు,అంబేద్కర్ సంఘం సలహాదర్లు ఎర్రం స్వామి, పూజారి సురేందర్ బాబు,సీనియర్ నాయకులు గుళ్లగట్టు విజయరావు ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు వెంకటస్వామి,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, జిల్లా నాయకులు ముత్యాలు,మహిళా నాయకురాలు కాటూరి సుగుణ ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం మంగపేట మండల కమిటీ నాయకులు, బసరికాని నాగార్జున దాసరి ఎల్లయ్య బూర్గుల సతీష్, జాడి సంబశివరావు, రవి, నరంహారావు, రామటెంకి మాణిక్యం కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి బుజ్జి, యెంపెల్లి దేవందర్, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య,బోడ సతీష్, గోమాస్ నర్సింహారావు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ రాగా గ్రామాల్లో రాజకీయం వేడి వేడిగా....

- **గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ పదవుల కోసం పార్టీల మధ్యపోటీ మరింత హోరాహోరీగా ...**
- **ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో గ్రామాల్లో రాజకీయ జ్వరం మండుతోంది...**






**పినపాక /నవంబర్ డి డి 9 వార్త**

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మండల్లో కరకగూడెం, పినపాక , ఆళ్లపల్లి, గుండాల , అశ్వాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సందడి పెరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ పదవుల కోసం పార్టీల మధ్యపోటీ మరింత హోరాహోరీగా మారింది. ప్రతి పంచాయతీలో, ప్రతి మండలంలో ఒక్కో పార్టీకి చెందిన ముగ్గురు, నలుగురు నాయకులు నామినేషన్ దాఖలు చేయడానికి ముందుకు రావడంతో స్థానిక రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారాయి. గ్రామాల్లో రోజంతా ఎన్నికల చర్చలు సాగుతుండగా ప్రజలు ఎన్నికల కోడ్ నేపథ్యంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే అభ్యర్థులు తమ తమ ఓటు బ్యాంకులను బలపరిచే పనిలో పడ్డారు. ఇళ్లకి ఇళ్లకి తిరిగి తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకుంటూ, గ్రామ సమస్యలను తెలుసుకుని ప్రజల నమ్మకాన్ని సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అభ్యర్థుల అనుచరులు చిన్న చిన్న ర్యాలీలతో, ముసాయిదా ప్రచారాలతో గ్రామాల్లో చురుకుగా కదులుతున్నారు. ప్రజలకు సామాన్య సమస్యలను పరిష్కరిస్తామనే హామీలు ఇవ్వడం, గ్రామాభివృద్ధికి కృషి చేస్తామనే భరోసా ఇవ్వడం ఇప్పుడు అన్ని అభ్యర్థుల్లో కనిపిస్తున్న సామాన్య లక్షణంగా మారింది. గ్రామాల్లో ఎన్నికల వేళ పార్టీ నాయకత్వం కూడా బిజీగా మారింది. ప్రతి పార్టీ తమ అధికార వర్గాలను గ్రామాల్లో విస్తరించి అభ్యర్థుల బలహీనతలు, బలాలను అంచనా వేసే ప్రయత్నాలు చేస్తోంది. వర్గాలుగా విడిపోయిన నేతలను ఒకచోట చేర్చేందుకు పార్టీలు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తున్నాయి. దీనితో అనేక పంచాయతీల్లో లోపలి సమీకరణలు, గ్రూప్ రాజకీయాలు, నేతల మధ్య నచ్చచెప్పే ప్రక్రియలు వేగంగా సాగుతున్నాయి. పోటీ ఎక్కువగా ఉండటంతో పలు గ్రామాల్లో ఒకే పార్టీకి చెందిన పలువురు నాయకులు నామినేషన్ వేసేందుకు సిద్ధపడుతుండటం కూడా గమనార్హం. ఇది పార్టీ అభ్యర్థుల ఎంపికలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. పలు చోట్ల ఎవరు నిజమైన అభ్యర్థి, పార్టీ మద్దతు ఎవరికి అనే విషయంపై స్పష్టత లేక యాక్టివిస్టుల్లో అయోమయం కూడా నెలకొంది. ఇక ప్రజల వైపున చూసుకుంటే, వారు ఈ సారి అభ్యర్థులను ఎన్నుకునే విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని భావిస్తున్నారు. గ్రామ అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వెలుతురు వంటి ప్రాథమిక సమస్యలను పరిష్కరిస్తారా అనే కోణంలో అభ్యర్థులను పరిశీలిస్తున్నారు. గతంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ప్రాంతాల్లో ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ పనులు తాత్కాలికంగా నిలిచిపోయినప్పటికీ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సరైన నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల హడావిడి మరింత ఉత్కంఠభరితంగా మారింది. నామినేషన్ గడువు దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు గ్రామాల్లో తిరుగుతూ మద్దతు సంపాదించేందుకు పోటీ పడుతున్నారు. మొత్తంగా చూస్తే, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో గ్రామాల్లో రాజకీయ జ్వరం మండుతోంది. అభ్యర్థిత్వ ప్రకటనల నుండి ప్రచార వ్యూహాల వరకు ప్రతి చర్య ఉత్కంఠను రేకెత్తిస్తోంది. సర్పంచ్ ఎన్నికల హడావిడి మరో కొద్ది రోజులు పీక్‌కు చేరుకునే అవకాశముందని గ్రామస్తులు పేర్కొంటున్నారు...

# రాత్రికి రాత్రే రాజయోగం

- **తల్లి సర్పంచ్, కొడుకు వార్డ్ నెంబర్**
- **రిజర్వేషన్ల రూపంలో పేదోడికి జాక్‌పాట్!**
- **అక్కడ ఎలక్షన్ లేదు.. సెలక్షనే!**
- **ఒక్క ఓటు అడగకుండానే గ్రామ సింహాసనం.**
- **ఇది కదా అసలైన అదృష్టం!**
- **మహర్దశ అంటే ఇదే.. పైసా ఖర్చు లేకుండానే పల్లె పోరులో పేదలకు పట్టాభిషేకం.**
- **ఖమ్మంలో వింత.. నామినేషన్ వేస్తే చాలు ఆ సీటు వారిదే!**

**చింతకాని,నవంబర్ 26,(డీడీ9 వార్త):**

సాధారణంగా ఎన్నికలంటేనే డబ్బు ప్రవాహం, మందు, విందు రాజకీయాలు, ఓటు కోసం గడప గడపకూ తిరిగే నాయకులు కనిపిస్తారు. కానీ, తెలంగాణలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో రెండు చోట్ల మాత్రం సీన్ పూర్తిగా రివర్స్ అయ్యింది. అక్కడ పైసా ఖర్చు లేదు, ప్రచారం అసలే లేదు.. కనీసం పోటీ చేసే నాథుడే లేడు. నిన్నటి దాకా రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వెళ్లదీస్తున్న నిరుపేద కుటుంబాలకు అదృష్టం 'రిజర్వేషన్ల' రూపంలో వరించింది. ఒక్క ఓటు అడగకుండానే, నామినేషన్ వేస్తే చాలు సర్పంచ్ పీఠం దక్కే అరుదైన జాక్‌పాట్ ఇది. ఖమ్మం, జిల్లాల్లో చోటుచేసుకున్న ఈ అద్భుత ఘట్టం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది.

ఖమ్మం జిల్లా చింతకాని మండలం రాఘవాపురంలో దాదాపు 471 మంది ఓటర్లు ఉన్నప్పటికీ, అక్కడ ఎస్సీ సామాజిక వర్గానికి చెందినది కేవలం ఒక్కటే కుటుంబం. ఆ గ్రామంలో కాంపల్లి కోటమ్మ, ఆమె కుమారుడు రమేశ్ మాత్రమే నివసిస్తున్నారు. సర్పంచ్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో కోటమ్మకు పోటీనే లేకుండా పోయింది. ఇక ఆమె కుమారుడు రమేశ్ 4వ వార్డు మెంబర్‌గా ఎన్నిక కానున్నారు. ఆ సామాజిక వర్గంలో పోటీకి మరో వ్యక్తి కూడా లేకపోవడంతో, తల్లి సర్పంచ్‌గా, కొడుకు వార్డు మెంబర్‌గా ఏకగ్రీవం కావడం ఖాయమైంది. దేవుడు వరమిస్తే ఇలాగే ఉంటుందేమోనని గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. రాజకీయ గంధం తెలియని ఆ కుటుంబం, ఇప్పుడు నేరుగా గ్రామ పాలన పగ్గాలు చేపట్టబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో పోలింగ్ జరగాల్సి ఉండగా, మిగతా చోట్ల అభ్యర్థులు గెలుపు కోసం తంటాలు పడుతున్నారు. కానీ ఈ గ్రామంలో మాత్రం ఆ కుటుంబం అప్పుడే విజయోత్సవాలకు సిద్ధమయ్యాయి. కేవలం నామినేషన్ పత్రం దాఖలు చేస్తే చాలు.. వారి జీవితం మారిపోతుంది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరుదైన దృశ్యాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ఏది ఏమైనా, ఈ పంచాయతీ ఎన్నికలు ఆ నిరుపేద కుటుంబం జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం ఖాయంగా కనిపిస్తోంది.

# ప్రత్యేక మార్గదర్శక ఫ్లెక్సీలు, సూచిక బోర్డులు ఏర్పాట్లు..

- **నామినేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా చూసుకున్నామని ఎంపీడీవో కుమార్ చెప్పారు.**






**పినపాక / కరకగూడెం , నవంబర్ 26 డి డి 9 వార్త ...**

కరకగూడెం మండలం ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అభ్యర్థులు సమయానికి నామినేషన్లు దాఖలు చేసుకునేలా కార్యాలయ ముందు ప్రత్యేక మార్గదర్శక ఫ్లెక్సీలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థి వరుసగా నామినేషన్ వేయడానికి ప్రత్యేక కౌంటర్లు, ప్రజలు నిలబడేందుకు షెడ్డు, త్రాగునీరు, సెక్యూరిటీ సిబ్బంది వంటి సౌకర్యాలు కూడా కల్పించినట్లు వివరించారు.

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఏ విధమైన అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా విజిలెన్స్ టీంలను కూడా నియమించినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ పత్రాల పరిశీలన, పరిశుభ్రత, క్యూలైన్ వ్యవస్థ, ప్రజలకు సమాచారం అందించే హెల్ప్‌డెస్క్ వంటి చర్యలతో ఈసారి నామినేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా చూసుకున్నామని ఎంపీడీవో కుమార్ చెప్పారు. ప్రజలు, అభ్యర్థులు సహకరించడంతో ప్రక్రియ మరింత స్మూత్‌గా సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**బోనకల్,నవంబర్ 26,(డీడీ9 వార్త):**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా నళిని శ్రీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు,అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 లో భారతదేశంలో భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కుడిన మన దేశానికి ఒక దృఢమైన ప్రజాస్వామ్య బద్ధమైన ఒక రాజ్యాంగం కావాలని నిర్ణయించడం జరిగింది. భారత రాజ్యాంగ డ్రాఫ్టన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు సమన్యాయం ప్రజలందరికీ సమాన హక్కులు మన రాజ్యాంగంలో పొందుపరిచారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26వ తేదీన భారత ప్రభుత్వానికి రాజ్యాంగాన్ని అప్పగించారు. ఈ రోజునే రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1950 జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాము, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని గొప్పతనాన్ని మనం స్మరించుకోవాలి అని తెలియజే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో [BRS] పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బి ఆర్ ఎస్ నాయకులు.

**గోవిందరావు పేట్, నవంబర్ 26(డి డీ 9 వార్త)**

ములుగు జిల్లా గోవిందరావు పేట మండల్ పస్రా గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది.. గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ చారి అలాగే మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సూడి శ్రీనివాస్ రెడ్డి గారు హాజరైన మాజీ ఎం. పి. పి సూడి శ్రీనివాస్ రెడ్డి గారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అబ్బద్దాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై కేసిఆర్, కేటీఆర్ గారి నాయకత్వంలో బిఆర్ఎస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుంది అనే దృఢ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలను ఈ స్థానిక ఎన్నికల్లో ఎక్కడికక్కడ ఎండగడుతూ ముందుకు సాగుద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో... మాజీ ఎంపిటిసిలు వెలిశాల స్వరూప, లావుడియా రామ చంద్రనాయక్, లకావత్ చందులాల్, వర్ధం చందర్ రాజు, పట్టపు వెంకటరెడ్డి , శ్యామల సమ్మిరెడ్డి , గజ్జి ఏలేందర్, ఏ కుల ధనంజయ, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, ఎడవెల్లి వెంకటరెడ్డి ఎల్లావుల శేఖర్ , ధారావత్ పున్నం, తుడుసు వెంకన్న, మిడుదల వెంకన్న, భూక్య సంతోష్, సుడి సతీష్ రెడ్డి జాలి వెంకన్న, బజారు క్రాంతి, ఊటుకూరు వెంకటరామయ్య, గోడ్డల ఉపేందర్, అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంచడం కాదు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకి ఇచ్చినహామీలు ఏమయ్యాయో చెప్పాలి

- ప్రభుత్వం పై ధ్వజమెత్తిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి

**వాజేడు,నవంబర్ 26,(డిడి9 వార్త):**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చే అన్ని సంక్షేమ పథకాల ను రద్దుచేసి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేసరికి మహిళల ఓట్ల కోసం రేవంతన్న కానుక అని చెప్పి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలను ఇప్పుడు ఇచ్చి ఓట్ల రాజకీయం చేస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి ప్రభుత్వం పై ద్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు మహిళలకు అనేక వరాలు కురిపించి వారి ఓట్లతో గద్దెనెక్కినంక గతంలో వారికి వచ్చేటటువంటి అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసిందని అన్నారు.గత ప్రభుత్వం లో తెలంగాణాలో అతి పెద్ద సంప్రదాయబద్ధమైన బతుకమ్మ పండుగను అట్టహాసంగా ప్రజలు జరుపుకున్నారని కానీ ఈ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అవహేళన చేసిందన్నారు.సంవత్సరానికి ఒక సారి



జరుపుకునే పండుగను గత ప్రభుత్వం అధికారికంగా నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకునేటట్లు ఏర్పాట్లు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం పండుగ రోజు సరైన లైటింగ్ కూడా ఏర్పాటు చేయలేకపోయిందన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ పండుగకు ముందే మహిళలకు బతుకమ్మ చీరలు ఇచ్చి వారు పండుగను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేదని,కానీ ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు చీరలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిపోయి రెండుసార్లు వచ్చిన బతుకమ్మ పండుగకు కనీసం ఒక్క చీర కూడా ఇవ్వకపోగా ఇప్పుడు ఓట్ల కోసం చీరలు పంచి మహిళల మెప్పు పొందాలని ప్రయత్నం చేస్తుందని,అవికూడా గత ప్రభుత్వం లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు కెసిఆర్ చీరలు అందచేస్తే ఈ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల లో ఉన్న వారికే ఇచ్చి చేతులు దులుపుకోవడం శోచనీయమన్నారు.ఎన్నికలప్పుడు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ బ్యాంకు ఖాతాల్లో నెలకు 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు 24 నెలలు పూర్తయినా ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వలేదని 24 నెలలకు నెలకు ఇస్తామన్న 2500 ప్రకారం ప్రభుత్వం ప్రతీ మహిళకు ఇప్పటివరకు 60000 రూపాయలు బాకీ ఉన్నదని,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ డబ్బులు వారి ఖాతాలో జమ చేసి ఓట్లు అడగాలన్నారు.గత ప్రభుత్వం ప్రపంచం లోనే ఎక్కడా లేనివిధంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కల్యాణలక్ష్మి పేరుతో లక్ష రూపాయలు వారికి ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకుందని అధికారంలోకి వస్తే లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని గొప్పలు పలికిన ఈ ప్రభుత్వం ఎవరికి ఇచ్చిందో చెప్పాలన్నారు.మాతాశిశు మరణాల నివారణకై, తల్లీ బిడ్డల సంక్షేమానికై బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్,ప్రభుత్వ ఆసుపత్రిలో వారికి సకల సౌకర్యాలు కల్పించి,మగ పిల్లవాడు పుడితే 12 వేలు, ఆడపిల్ల పుడితే 13 వేలు ఇచ్చి వారికి ఏ లోటు లేకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటే ఈప్రభుత్వం వాటన్నింటినీ రద్దు చేసిందన్నారు.వితంతు మహిళలకు 4000 రూపాయల పెన్షన్ అని ఆశచూపి ఇచ్చే 2000 రూపాయలను కూడా సమయానికి ఇవ్వటం లేదన్నారు. అంతేగాక చదువుకునే విద్యార్థినులకు స్కూటీ లు అని చెప్పి ఇంతకీ ఆ పథకం అతీగతీ లేదన్నారు.మహిళలకు వచ్చే అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసి ఈ రోజు కొత్తగా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందటానికి కొత్తగా డ్రామాలు మొదలు పెట్టారని,ఒక్క మహిళలకే ఇన్ని రకాలుగా,వారికి వచ్చే సంక్షేమ పథకాల్లో కోత పెట్టీ, ఈ రోజు కొత్తగా మీరేదో ఎన్నికల లో లబ్ధి పొందటానికి వేసే ఎత్తులు ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతారన్నారు

## భక్తుల దాహం తీర్చిన నూతన కార్యదర్శి రోహిణి

- బోరింగ్ మరమ్మతులు పూర్తి
- 9 నెలల నిరీక్షణకు తెర, గ్రామస్తుల హర్షం
- డిడి9 వార్త ఎఫెక్ట్

**దుమ్ముగూడెం, నవంబర్ 26 ( డిడి 9 వార్త)**

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మి నగరం గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న భక్తులకు, ప్రజలకు అవసరాన్ని తీర్చే తాగునీటి బోరింగ్ చేతి పంపు విషయంలో నెలకొన్న సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. దాదాపు తొమ్మిది నెలల క్రితం మరమ్మతుల కోసం చేతిపంపు బోరింగ్‌ను విప్పి వదిలివేయడంతో, భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఇదే విషయమై, ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకుని డిడి9 వార్త పత్రిక "బోరింగ్ విప్పారు.. ఫిట్టింగ్ మరిచారు" అనే శీర్షికతో సవివరమైన కథనాన్ని ప్రచురించింది.

ఈ కథనానికి లక్ష్మినగరం గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శి రోహిణి తక్షణమే స్పందించారు. ఆమె బాధ్యతలు స్వీకరించకముందు



DD9 వార్త
www.dd9vaartha.in
06 Nov 2025 - Page 9

**బోరింగ్ విప్పారు, ఫిట్టింగ్ మరిచారు!**

- 9 నెలలుగా నీరు లేక ఇబ్బందులు
- పట్టించుకోండి మహాప్రభో అంటూ భక్తులు, ప్రజల ఆర్తనాదాలు

దుమ్ముగూడెం నవంబర్ 5 (డిడి9 వార్త) దుమ్ముగూడెం:

నుంచీ పెండింగ్‌లో ఉన్న ఈ ముఖ్యమైన బోరింగ్ రిపేరుపై ప్రత్యేక చొరవ తీసుకుని మరమ్మతులు పూర్తి చేయించారు. పంప్‌ను పునరుద్ధరించడంతో, ముఖ్యంగా ఆలయానికి వచ్చే భక్తుల తాగునీటి సమస్య తీరిపోయింది.

సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్యదర్శి రోహిణిని లక్ష్మి నగరం గ్రామస్తులు, భక్తులు హృదయపూర్వకంగా అభినందించారు. పత్రిక కథనానికి స్పందించి, ప్రజల అవసరాన్ని తీర్చిన సెక్రటరీ చొరవ పట్ల గ్రామస్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.



## పునర్జన్మను ఇచ్చిన వైద్యులు

**చర్ల, నవంబర్ 26 (డిడి 9 వార్త)**

చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్ సి) లో వైద్యుడిగా పనిచేస్తున్న డాక్టర్ రాంప్రసాద్ మెడికల్ ఆఫీసర్ తో బుధవారం డిడి 9 వార్త, చర్ల ప్రతినిధి ప్రత్యేకంగా మాట్లాడారు. తీవ్ర అస్వస్థతకు గురై ప్రభుత్వాసుపత్రి లో చేరిన చర్ల మండలం, జి.పి పల్లి గ్రామానికి చెందిన విస్సా రంగారావు (70) ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ రంగారావు అనే రోగిని తీవ్ర ఆయాసంతో 19 నవంబర్ న సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇక్కడికి రావడానికి కొన్ని రోజుల ముందు భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడని, వ్యయం ఎక్కువ కావడంతో ఆర్థిక స్తోమత లేక తిరిగి వారి ఇంటికి వచ్చేసారని అన్నారు. అనంతరం మరొకసారి ఆరోగ్యం క్షీణించడంతో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చారని, ఆయన ఆస్పత్రికి వచ్చినప్పుడు జ్వరంతో పాటు ప్లేట్లెట్స్ సంఖ్య చాలా తక్కువగా ఉన్నాయన్నారు. వెంటనే చికిత్స ప్రారంభించిన క్రమంలో మూత్రపిండాలు, కాలేయ సమస్యలు ఉన్నట్టు గుర్తించారన్నారు. అలాగే కామెర్లు, మూత్రం కూడా రాని పరిస్థితిలో అతనికి వైద్యం చేయడం ప్రారంభించామన్నారు. శ్వాస కూడా సరిగా తీసుకోలేకపోవడం ఆక్సిజన్ లెవెల్స్ తక్కువగా ఉండడం వలన డయాలసిస్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. కనుక రోగి పరిస్థితిని వారి కుటుంబ సభ్యులకు వివరించి పెద్ద ఆస్పత్రికి తీసుకువెళ్లాలి అని చెప్పగా వెళ్లే స్తోమత లేదని వారు తెలియజేశారు. తర్వాత డాక్టర్లందరూ కలిసి పాజిబిలిటీస్ ఆలోచించి ట్రీట్మెంట్ ప్రారంభించడం జరిగిందన్నారు. అదృష్ట వశాత్తు మెడికల్ మేనేజ్మెంట్ (మందుల) తోనే అతని కాపాడగలిగామని వివరించారు. ప్రస్తుతం రోగి యొక్క మూత్రపిండాలు, కాలేయం కూడా చాలావరకు నార్మల్ గానే ఉన్నాయని, అతను ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్లేట్లెట్స్ 40 వేలు మాత్రమే ఉన్నాయని ఇప్పుడు వాటి సంఖ్య 2 లక్షలకి చేరిందని అన్నారు. మంగళవారం అతనిని డిశ్చార్జ్ చేశామని అన్నారు. ఆయనను నెఫ్రాలజీ వైద్యుని దగ్గరకు రిఫర్ చేశామని అన్నారు. తరచుగా అతనిని ఆసుపత్రికి రావాలని సూచించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి కుదుటపడిందని తెలిపారు. ఈ విషయంలో ప్రోత్సహించిన ఆసుపత్రి సూపరిండెంట్, భద్రాద్రి కొత్తగూడెం డిఎంహెచ్వో, డిస్ట్రిక్ట్ కలెక్టర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంలో తనకు సహకరించిన ఆసుపత్రి సిబ్బందిని



కొనియాడారు. అనంతరం డిడి 9 వార్త చర్ల ప్రతినిధి రంగారావు ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ తన ఆరోగ్యం బాగా దెబ్బతిన్నదని, ఆ పరిస్థితిలో ఉన్న నన్ను చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వాసుపత్రి లోని డాక్టర్స్ సాయి వర్ధన్, రాంప్రసాద్ లు ప్రత్యేక చికిత్స అందించారని, తన ప్రాణాలు కాపాడిన వారికి ఎప్పటికీ రుణపడి ఉంటానని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆస్పత్రి లోని ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించారని, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.







# అరణ్య రక్షణ పేరుతో ఆస్తుల ధ్వంసం

- అటవీ శాఖలో అవినీతి కంకణం.!
- వాచ్ టవర్ల నిర్మాణం ప్రజాధన దుర్వినియోగం
- రహదారి లేని అభివృద్ధి బాధ్యత లేని నియంత్రణ!
- పచ్చని చెట్లపై గొడ్డళ్లు కాంట్రాక్టర్లకే అడ్డుగా అడవులు!
- ప్రజల ఆగ్రహం విచారణకు పీడనం!
- అడవిలో రహదారి నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా..?





**మణుగూరు, డీడీ 9 వార్త :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాయిగూడెం నుండి గుట్ట మల్లారం పంచాయతీ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర చెట్లను తొలగించి ఇసుక లారీలు పోయేందుకు రహదారి పనులు చేపట్టారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ అధికారుల నుండి అనుమతులు రావాలి. అలాంటి అనుమతులు రాకుండానే చెట్లను తొలగించారని విమర్శలు వస్తున్నాయి. అడవుల గుండా రహదారి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలంటే అటవీ శాఖలో ఖచ్చితమైన చట్టబద్ధ విధానాలు అమలులో ఉంటాయి. ముందుగా సంబంధిత శాఖలు రహదారి అవసరాన్ని తెలియజేస్తూ అటవీ శాఖకు ప్రతిపాదన సమర్పించాలి. ఆ తర్వాత అటవీ అధికారులు ప్రాంతాన్ని క్షేత్రస్థాయి పరిశీలన చేసి, అడవీ భూమి వినియోగం వల్ల కలిగే పర్యావరణ ప్రభావంపై నివేదిక తయారు చేయాలి. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిపాదన కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు పంపబడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక అనుమతి ఇచ్చిన అనంతరం పరిహార అరణ్యీకరణ, చెట్ల విలువ చెల్లింపు, పర్యావరణ నిబంధనల అమలు వంటి షరతులు విధిస్తుంది. అన్ని నిబంధనలు నెరవేర్చిన తర్వాత తుది అనుమతి మంజూరు చేస్తారు. అటవీ అనుమతులు వచ్చిన తరువాతే రహదారి నిర్మాణానికి సంబంధించి టెండర్ ప్రక్రియ ప్రారంభించాలి. ఈ పనులకు సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసి, ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఈ టెండర్ విధానంలో బిడ్లు ఆహ్వానిస్తారు. అర్హత కలిగిన కాంట్రాక్టర్ల బిడ్లను సాంకేతికంగా పరిశీలించిన తర్వాత తక్కువ ధర (L1) సూచించిన అర్హత గల కాంట్రాక్టర్‌కు పని అప్పగిస్తారు. ఆ తర్వాత వర్క్ ఆర్డర్ జారీ చేసి పనులు ప్రారంభిస్తారు. ఈ మొత్తం ప్రక్రియలో అటవీ శాఖ పాత్ర ప్రధానంగా అడవీ భూములకు సంబంధించిన అనుమతులు ఇవ్వడం, పనులపై పర్యవేక్షణ చేయడం, చెట్ల తొలగింపు, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు అమలు చెందుతున్నాయా లేదా అన్నదాన్ని పర్యవేక్షించడం వరకే పరిమితం. చట్టబద్ధ విధానాలు పాటించినప్పుడే అడవుల గుండా రహదారి నిర్మాణానికి అనుమతి లభిస్తుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కానీ ఇక్కడ అదేమీ జరగకుండానే పనులు ప్రారంభిస్తున్నారని తెలుస్తోంది. ఎన్ని మొక్కలు తొలగించారు, వాటికి ప్రత్యామ్నంగా ఎక్కడ మొక్కలు నాటు తున్నారనేది స్పష్టత లేదు. దీంతో కొందరు ప్రజా సంఘాలు అడవిని నాశనం చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.









